apmas 20 Years of Journey Empowered Communities

Aide à l'Enfance de l'Inde et du Népal

# శ్రీ రాగి సాగు పద్ధతి

రాగి పంటను వర్షాధార సాగు చేస్తారు. తక్కువ లోతుగల నేలలు మరియు ఇసుక నేలలు పంటను సాగు చేయడానికి అనుకూలంగా ఉంటుంది. విత్తనాన్ని వెదచల్లే మరియు నారు దగ్గరగా నాటే పద్ధతిలో దిగుబడి చాలా తక్కువగా ఉంటుంది. కానీ "గుళి రాగి" లేదా "శ్రీ రాగి" పద్ధతి వలన రైతులు తమ దిగుబడులను పెంచుకోవచ్చు

## ఈ పద్ధతి లో ప్రాధమిక సూత్రాలు:

1. లేత నారును ఎంచుకొని పొలంలో నాటుకోవడం
2. మొక్కల మధ్యన దూరం ఎక్కువగా ఉంచటం
3. మొక్క లకు అధిక సూర్య రష్మి తగిలేటట్టు పెంచడం
4. సేంద్రియ ఎరువులని వాడటం
5. ఎద్దు, కలుపు తీసే పరికరాలను ఉపయోగించి మొక్క వేర్లు బాగా పెరగటానికి అంతరకృషి చేయడం
6. పిలకలు అధికంగా పెరగటానికి తేలికపాటి కర్రదుంగను లాగటం వంటి అంతరకృషి చేయటం
7. పంట అవసరాన్ని బట్టి రక్షక తడులు ఇవ్వడం
8. సహజ పద్ధతిలో సస్యరక్షణ చేయుటం

## శ్రీ రాగి సాగులో ముఖ్య మైన పద్ధతులు

**1. విత్తనాల ఎంపిక:** నాణ్య మైన వితనాేత లు ఎంపిక చేసుకొని బీజామృతంలో మరియు ట్రైకోడెర్మా వీరిడితో వితన్త శుద్ధి చేసి నారుమడి తయారు చేసుకోవాలి. విత్తన శుద్ధి చేసిన విత్తనాలను ఇసుక, మట్టి, కంపోస్ట్ ఎరువులను 1:1:1 నిష్పత్తిలో కలపాలి.

**2. నారుమడి తయారీ:** 40 చదరపు అడుగుల నారుమడిని తయారు చేయాలి. దానికి 4 మీటర్లు పొడవు,4 మీటర్లు వెడల్పు మరియు 1 మీటరు ఎత్తు కొలతతో నారుమడిని తయారు చేసుకోవాలి. నారుమడిలో 500 కిలోల పశువుల ఎరువుని వేసుకోవాలి. ఒక ఎకరానికి 300 నుండి 500 గ్రాముల విత్తనం సరిపోతుంది. నారుమడిపై వరుసలు తయారు చేసి, వాటిలో వితనాేత లను విత్తాలి. విత్తిన తరువాత నారుమడి పైన వానపాముల ఎరువు గాని లేదా బాగా చివికిన పశువుల ఎరువును ఒక పలచని పొరగా చల్లాలి. మొక్క లు ఆరోగ్య వంతంగా పెరగటానికి ఒక వంతు జీవామృతాన్ని 10 వంతుల నీటిలో కలిపి నారుమడిపై పిచికారీ చేయాలి. మొక్క లను తీవ్రమైన ఎండ నుండి, పక్షుల నుండి రక్షించడానికి ఎండు గడ్డిని నారుమడిపై పరచాలి (మల్చింగ్).





**3. నేల తయారీ మరియు అచ్చువేయడం:** ఒక ఎకరానికి 2 నుండి 4 టన్నుల పశువుల ఎరువును వేసి అవి భూమిలో కలిసేలా నేలను దున్ని చదును చేయాలి. మార్క రతోేల వరుసల మధ్య న 25x25 అంగుళాల దూరం ఉండేటట్లు అచ్చులు వేసుకోవడంవల్ల మంచి దిగుబడి పొందవచ్చు. ఈ అచ్చులు ఎరువు లేదా వర్మీకంపోస్టుతో గుర్తుపెట్టాలి. నాట్లు వేయాల్సిన దూరానికి అనువుగా కొయ్య లతో మార్క ర్లను తయారు చేసి, నేలపై రెండువైపులా లాగితే చదరంగా అచ్చు గుర్తులు వస్తాయి. వీటిపై కొంత ఎరువులు వేయడం వాళ్ళ గుర్తించడం సులువవుతుంది. సైకిల్ వీడరుతో కానీ ఎద్దులతో కానీ బోదెలు తీయాలి.

**4. నాట్లు వేయటం:** 12 - 20 రోజుల వయస్సు గల లేత నారు ను ఎంపిక చేసుకోవాలి. నారు తీయడానికి రెండు గంటల ముందునారుమడిని నీటిలో తడపాలి. వేరు వ్య వస్థ పాడవకుండా మొక్క లను మట్టితో సహా పార లేదా వెడల్ప యినా రేకుతో జాగ్రతగాేత తీయాలి. నారు తీసిన 30 నిమిషాలలో నాలుగు గీతలు కలిసిన చోట చదరంగం మూలలో ప్రధాన పంట పొలంలో నారును నాటాలి. చిన్న బోదెలు తీసి వాటిలో మొక్క ను ఉంచి మట్టితో కప్పితే నారు వేర్లు దెబ్బ తినకుండా ఉంటాయి.



**5. అంతరకృషి:** ఈ పద్ధతి వేర్లు బాగా పెరగటానికి, నేలను గుల్ల పరచడానికి, కలుపును తీయడానికి పాటించాలి. నారు నాటిన ప్రతి 15, 25 మరియు 35 రోజులకి ఎడ్ల గొర్రు / గుంటక లేదా సైకిల్ వీడరుతో కలుపు తీసి జీవామృతం పిచికారీ చేసిన తరువాత తేలికపాటి కర్రదుంగను పంటపైన లాగాలి. దీనివల్ల కలుపు మొక్క లు పోవటమే కాకుండా, వేరు వ్య వస్థకు గాలి, నీరు, పోషకాలు అధికంగా అంది వేర్లు పటిష్టాంగా తయారు అవుతాయి. మొక్క లు దూరం నాటడం వలన ఎడ్ల సహాయంతో గాని సైకిల్ వీడరుతో కలుపు సులభంగా తీయవచ్చు.

**6. పిలకలు ఎక్కువగా రావటానికి తేలికపాటి కర్రదుంగను లాగటం:** ఈ పద్ధతిని "గుళి రాగి" అంటారు, దీని వలన ప్ర త్యేకంగా ఎక్కువ దిగుబడులు కలుగుతాయి. కలుపు తీసిన తరువాత లేత మొక్క లపైనుండి కలప దుంగను లాగాలి. కర్రదుంగను తాడుకి కట్టి ఎద్దుల సహాయంతో లేదా రైతు తానే దీనిని లాగవచ్చును. ఇలా చేయడం వలన మొక్క వేర్లు మరియు కాండం కలిసే చోట మొక్క లు వంగిపోయి, విభజన కణజాలం ప్రే రణపొంది అధిక పిలకలు వేస్తాయి. నారు నాటిన 15, 30, 45 రోజుల మధ్య లో మూడు సార్లు పొలంలో అన్ని దిక్కులనుండి (తూర్పు నుండి పడమరకు తిరిగి వెనక్కు; ఉత్తరం నుండి దక్షిణానికి తిరిగి వెనకకు) లాగాలి.

**7. నీటి యాజమాన్యం :** వర్షాధార వ్య వసాయంలో వానల మధ్య బెటరాఁటు వటం వళ్ళ పంట నష్టం జరుగుతుంది. ప్ర తి 3 నుండి 5 ఎకరాల పంటకు ఒక రక్షక తడి ఇవ్వాలి. నేలలో ఎక్కువ సేంద్రియ పదార్థం ఉన్న పుడు తేమ ఎక్కువసేపు ఉంటుంది.

**8. పంట కోత:** గింజలు గోధుమ రంగులోకి మారి, వెన్ను ఆకూ పండినట్లు ఉన్న పుడు పంటను కోయాలి. మొక్క కు ఎక్కువ పిలకలు ఉంటే 2, 3 ధపాలుగా పంటను కోయాలి. పంట కోత అయినాక పంటను 2 నుండి 3 రోజులు పొలంలోనే అరబెట్టాలి. వాటిని మట్టి బెడ్డలు, ఇసుక కలవకుండా టార్పాలిన్లను నేలపై పరిచి వెన్నులను కర్రతో కొట్టి లేదా ట్రా కరుఁటు నడిపి గాని గింజలను వేరు చేయాలి. పంట అమ్మే సమయంలో తేమ శతం 12 నుంచి 14 వరకు ఉండేలా చూసుకోవాలి.



## పురుగుల మరియు తెగుళ్ల సస్య రక్షణ చర్యలు:

| తెగుళ్ల నివారణ పద్ధతులు | పురుగుల నివారణకు సాగు పద్ధతులు: |
|---|---|
| 1. బీజామృతంతో విత్తన శుద్ధి చేయాలి | 1. బంతిని లేదా బెండను ఎర పంటగా సాగు చేయాలి |
| 2. ట్రైకోడెర్మా విరిడి పొడిని పశువుల ఎరువుతో కలిపి నెలలో వేయాలి | 2. తెగుళ్లు సోకినా పంట అవశేషాలను తొలగించాలి |
| 3. తెగులు తట్టుకునే రకాలను ఎంచుకోవాలి | 3. నత్ర జని ఎరువులను వాడకాన్ని తగ్గించాలి |
| 4. శొంటిపాల కషాయాన్ని పంటపై పిచికారీ చేయాలి | 4. సాలీడు, అక్షింతల పురుగు వంటి మిత్ర పురుగులు ఉండేలా చూడాలి |
| 5. కలుపు మొక్క లు లేకుండా చూడాలి | 5. వేసవి దుక్కులు చేయాలి |
| 6. తెగులు సోకిన మొక్క లు పీకి కాల్చేయాలి | 6. దీపపు ఎరలు పెట్టా |

## శ్రీ పద్ధతి యొక్క ప్రయోజనాలు:

- అధిక ధాన్యం దిగుబడి పొందవచ్చు
- తక్కువ పంట వ్యవధి
- తక్కువ రసాయన వాడకం
- తక్కువ నీటి అవసరం (సంప్రదాయ సాగు పద్ధతి)
- జీవన ఎరువుల ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది
- రాగులలో క్యాల్షియం, ఐరన్, ప్రో టీన్, ఫైబర్ మరియు మినిరల్స్, అయోడిన్ పుష్క లంగా లభిస్తుంది
- పోషకాలను అందరించడమే కాకుండా, రోగ కారకాలను శరీరం నుంచి తొలగించి, దేహాన్ని శుద్ధిచేస్తాయి. మనిషికి ఆరోగ్యం అందిస్తాయి

**రాగులలో ఖనిజాలు, విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిని తీసుకోవడం వలన ప్రజలు వారి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది, ఇది తీవ్రమైన కరోనా వైరస్ కి వ్య తిరేకంగా పోరాడటంలో ఉపయోగపడుతుంది.**

కురబలకోట ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
జంగాలపల్లి, కడప మెయిన్ రోడ్డు
అంగళ్ళు పోస్టు, కురబలకోట మండలం
చిత్తూరు జిల్లా - 517350
ఫోన్: 6302408917

వాల్మీకిపురం ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
పాత సొసైటీ బిల్డింగ్, బైపాస్ రోడ్డు
వాల్మీకిపురం మండలం
చిత్తూరు జిల్లా - 517299
ఫోన్: 9398364218

మహిళా అభివృద్ధి సొసైటీ
ప్రధాన కార్యాలయం
ప్లాట్ నెంబర్: 11 & 12
తానేషనగర్, మణికొండ
హైదరాబాద్ - 500089
ఫోన్: 08413403118 /19/20